

# నామీద కేసు నడవాలిసిందే

కొనకళ్ళ వెంకటరత్నం

"ఒరేయ్ తిరుపతీ.. ఇదిగో చింతలతోపులో కొచ్చేశాం ... ఇక్కడ దాక్కుని లారీని అటకాయించాలి మనం. తెలిసిందా?" ముందు పిరికి నడుస్తున్న హవల్దార్ రంగయ్య వెనకబడిపోతున్న తిరుపతిని హెచ్చరించాడు.

తెల తెలవారుతోంది; పొగ మంచు చెదిరిన బూరుగు దూది పింజలల్లే గుత్తులు గుత్తులుగా పరుచుకుంటున్నది నలుదిక్కులా; బాపిన పెద్దపులి నాలికలా చింతలతోపు మధ్యనించి కంకర రస్తా అడ్డదిడ్డంగా జారిపోతోంది.

రోడ్డు అక్కడ మలుపు తిరుగుతుందని పి. డబ్ల్యు. డి. సైన్ పోస్టు చెయ్యి జాపి వార్నింగిస్తోంది.

కంబళీ గట్టిగా కప్పుకుని, "చంపేస్తివిగదయ్యా రంగయ్యబాబూ...హుహూ.. ఏం చలి ఏం చలి" పీక వణికిపోతున్నాడు తిరపతి.

గడువుమీద సర్వీ తోటలోంచి దూసుకొస్తున్న ఈదరగాలి, చింతలతోపులో దూరబడి, బైటపడే దారి తెలీక. బోనులోపడ్డ ఎలకలా గిల గిల కొట్టుకుంటోంది; గింజుకుంటూంది; గింగురుమని గోల పెడుతోంది.

రోడ్డు మలుపులో. ఈత డొప్పలచాటున, గంగానమ్మ చెరువు గట్టుమీద కాచారిద్దరూ. చుట్టూ అంతా నిర్మానుష్యంగా వుంది.

తిరుపతి కబుర్ల పోగు; వాడి నోరు కట్టించడం బ్రహ్మప్రళయంగా వుంది; మెల్లిగా వాడు బాతాఖానీ మొదలు పెట్టాడు.

'నారీ మీద ఎంత బియ్యం తర్లించేస్తున్నాడు గురో?"

"ఏమో మరి...డెబ్బయి బస్తాలదాకా ఎక్కించినట్టు భోగట్టా అందింది నాకు" లంకపొగాకు చుట్ట గుప్పుగుప్పు మంది రంగయ్య నోట్లో.

'ఓయబ్బ ... చలి చలి ... ఈదరగాలి యీత సోకితే ఆవ కరిచేస్తుంది గదయ్యా పిచ్చికుక్కలాగా."

ఒరి నీ దుంపతెగ - ఊగిపోతున్నావేమిట్రా సుఖం మరిగి! అవునా?"

'ఏందన్నావు? డెబ్బయి బస్తాలే? దాని తల్లి తగ్గొయ్యా. మనమేమో గింజకు దొరక్క సత్తుండా మిక్కడ!"

'పొదుగు కోసి పాలు త్రాగే మప్పుగదోయ్. నువ్వూ నేనూ చస్తే షావుకారుకేం? నెమిలికంట నీరు పెడితే వేటకాడికి జాలా యేం?"

"మారి దేవుడు మేలుచేస్తే ... ఈ నారీ సర్వీ తోట కెగువని చెక్కుపోస్టు దాటే రావాలిగందా .. మరి అక్కడ అధికార్లు 'లైసన్సు' లేకుండా ఎట్ట పోనిస్తారు దొరా? ఆ యవ్వారం కూపీదియ్యాల మారాజా. అక్కడ ఆపీసర్ల పని మా మోతగా వుందని పుకారు ... ఈ సావుకారికి 'రూల్సు' లేవు గామాల... బస్తాల తోనే సన్నదు పైకి ' గడ్డిలోంచి మీదుడిన గొల్లభామని విదిల్చికొట్టాడు తిరుపతి.

"రూల్సు సీకూనాకూను. షావుకారు గోవిందయ్య బయలుదేరితే రూల్సన్నీ పక్కకి తప్పుకుంటై. ఒకవేళ ఎవరైనా కాస్సేపు నోరు ఘుమఘుమంటై ఏమనుకున్నావోను!"

"అద్దమైన ఆపీసర్లకి వచ్చేనోట్లతో గంతలు కట్టేస్తాడు మరి ..ఇవి సాలదుగామాల...అల్ల ఆ కోపరేటివ్ డిపోకి పెసిడెంటొకటి పెసిడెంటు! అనుకుంటే ఏమి నాబంతే? ఆయనే గెల్చినాడు 'ఎలక్సన్'లో...గొర్రె కోసేవాణ్ణేగాని కానేవాణ్ణి నమ్మదుగందా? అది గెల్చేదాకా అంగం తొక్కినాడంటే నమ్ము."...'ఎలక్సన్' రోజుల్లో జేబులో పెద్ద పది రూపాయల నోటూ ..గొంతులో జారిన పుల్లసీటి బొట్లూ మరుపున బడిపోయినయ్యప్పుడే తిరుపతికి.

"అంగం తొక్కడు మరీ? జీతం బత్తెం లేకుండా మేకలుకాస్తానంటిప! ఎవరూ? తోడేలు!'

'ఆయన పెత్తందారీ వచ్చిందా ... రంగయ్య బాబూ... ఒక్కతులం సూసరు దొరికితే వొట్టు!'

"ఎందుకు దొరుకుతుందివాయ్? పిల్లికి రొయ్యల మొలతాడు కడితే అసింటాపోయి అదేపనిగా నమలదూ?"

"మా బాగా సెప్పినావు రంగయ్యబాబూ."

—బుర్రుమన్న శబ్దమయింది వెనకాల.

రేగిన రోడ్డుధూళి ఎర్రగా తెరగట్టేసింది. ఆ ముసుగులో 'లారీ హెడ్ లైట్లు' తాగినవాడి కళ్ళల్లే దూసుకొస్తున్నాయి

'హోల్డాన్-హోల్డాన్' అంటో హవల్దార్ రంగయ్యా, తిరపతీ రోడ్డుమధ్యకి ఒక్కగంతు గంతారు.

లారీ ఆగింది. హెడ్ లైట్లు ఆరిపోయాయి.

ముందుసీట్లో డ్రయివరు నక్కిని కూచుని. షావుకారు గోవిందయ్య మిడుతూమిడుతూ చూస్తున్నాడు.

చీకట్లో దయ్యమల్లే లారీకడ్డంగా నిల్చున్నాడు హవల్దార్ రంగయ్య.

'బ్యాటరీలైటు' అతని చేతిలో జిగ్గుమంది. ఆ వెలుగులో మంద్రుగట్టాలల్లే పాలిష్‌చేసిన నల్లని మిలిటరీబూట్లూ .. అతని చేతిలో అంతకన్నా నల్లని కణుజాతోలు 'హంటరూ'- విడివిడిగా ఒక్కసారి కనిపించి ... షావుకారు గోవిందయ్య గుండెలో గుబగుబ గొంతుదాకా వచ్చింది

'ఎవరదీ? హవల్దార్ రంగయ్యా? ఇక్కడ కాశావేమిటీ?' అని పాత పరిచయాన్ని పురస్కరించుకుని ప్రీతి వొలకబోస్తూ. మెల్లిగా లారీ దిగాడు. దిగుతోనే అరచెయ్యి కళ్ళకడ్డం పెట్టుకొని, పరకాయించిచూసి, 'ఎవరదీ? తిరుపతా?

ఏమిటి కథ ?" అన్నాడు.

ఎ ధపాగా సవరించుకున్నాడు తిరుపతి. 'ఏదో నెగంటి... గడేళ కన్ను పొడుచుకున్నా బియ్యపు గింజ దొరకలేదు... రేత్తిరయినా నిప్పుకయేమో వని దెవులాడుతన్నం."

హవల్దార్ రంగయ్య గ్యాటరీలైటు లారీ పైకి వరిన బస్తాలమీదికి ఫోకస్ చేసి, "ఏమిటి సార్ ఈ బస్తాలు ? ఎక్కడికి రవాణా ? 'అని సావకాశంగా లారీ చక్కలంట తిరుగుతో బస్తాలు లెక్క పెడుతున్నాడు.

'ఊక బస్తాలు.' నమ్మదని తెలిసిన్నీ...దబాయించి మాటబుద్ధికాలేదు గోవిందయ్యకి.

"ఆలాగా ?" అని పంట్లాం జేబులోనుంచి ఇత్తడి దీసుకెని బస్తాలు పొడిచి చూస్తున్నాడు రంగయ్య.

"ఎందుకూ ?" అని అనవసరపు ప్రశ్న ఒకటి వదిలి తల గోక్కున్నాడు గోవిందయ్య.

'అహ...ఏమీ లేదు... ఊక ఇంత గట్టిగా తగులుతున్నదేమా, అని" అంటూ తన పనిలో ఉన్నాడు రంగయ్య.

'ఓరయ్యల్లో ! ఇది సీకటి బేరంగామోను. యాదికి గోవిందయ్యాబూ ఈ బియ్యం ? సేలమా తిరవెంద్రమా ?" తప్పులో తారుతో రంగయ్య వెనకాలకి పడుకున్నాడు తిరుపతి.

షావుకారు గోవిందయ్యకి హవల్దారు రంగయ్య వెలవమీద పటాలంనించీ పాలెం వచ్చిన దగ్గర నించీ సింహస్వప్నంగా వున్నాడు. తనని అల్లరి పెడతాడని లాటీ ఆపాడు...సరే ..ఇక తరవాత ఇతని కార్యక్రమమేమిటీ అన్న మీ మాం స వచ్చింది.

"వేదిద్దేనీ?" అని డ్రయివరు దగ్గరకి వెళ్ళాడు హవల్దార్ రంగయ్య.

అంతవరకూ ఎలాగూ వస్తుందని పసిగట్టిన డ్రయివరు, అది చేతిలో రెడీగా వుంచుకున్నాడో ఏమో. 'ఇదిగోనండి' అని చటక్కున చేతిలో పెట్టాడు

చదువుకున్నాడు రంగయ్య.

చోళ్ళు సరఫరా అవుతున్నట్టుంది అందులో : రవాణా అవుతున్నయి బియ్యం; ఊకబస్తాలంటాడు షావుకారు భేషుగావుంది

"చిన్న నే నొచ్చి అరబస్తా బియ్యమడిగితే .. 'విలవ పదిబస్తాలేదు ..అవయినా డి. యస్. వో ఎక్కడికి పంపమంటే అక్కడికి పంపాలె' అని సెలవిచ్చారు తమరు!'

ఈ ప్రసంగంతో గోవిందయ్యకి చిరాకు పుట్టుకొచ్చింది రంగయ్యమీద కాదు ... తనమీద తనకే! ఆ అరబస్తా తగలేసినా బావుణ్ణు, ఇప్పుడీ మంత్రసాని దెబ్బలు తప్పేవి!

'రంగయ్యబాబూ . ఆ ఏదీ ఎలుతుర్లో బస్తాలు నెగవయ్యా ..ఇదేమో చీకట్లో సరుకు...సీకట్లోనే రవాణా గావాలి

తిరుపతి వ్యాఖ్యానానికి గోవిందయ్య చిర్రు మన్నాడు

మవ్వేమి బా కబుచకీ ... అవూ పెయ్యా వుండగా మధ్య గుంజ అర్సిందట ' వాక్క గదుము గదిమాడు వాణ్ణి.

"పిత్తం బాబయ్యా...సావుకారుగోరు ... అగ్గి మీద గుగ్గిలమయి పోతన్నరు" అని చేతులు గట్టుకుని తప్పుకున్నాడు తిరుపతి.

వాణ్ణి అటు గదమాయిస్తోనే. 'ఇదిగోరంగయ్యా ...ఇది దారి దోపిడీకింద వస్తుందిన్నీ ఏమను కుంటున్నావోను ... అసలీలారీ ఆపేందుకు నీకు హక్కులేవు తెలుసా ?" అని గొంతులో ఒక చిన్న బెదిరింపు లగించి ..రంగయ్యని దారికి తెద్దామని వ్యర్థప్రయత్నాలు సాగించాడు గోవిందయ్య.

'తగవయ్యా తగ్గు. ఆ బియ్యం మాది ; దాని ఖరీదే నీది ; తెలిసిందా ?" అని...గోవిందయ్యని ఒక్క దులుపు దులిపి—

"ఒరే తిరుపతీ వెంకాయిసీ, సత్తుల్నీ, వీరాణ్ణీ అందర్నీ కేకేసుకునిరా. ఈ లారీ మునసబుగారింటికి పట్టించి... ఇవి అక్కుళ్ళలే వున్నాయి... మేలైన సరుకులే .. రాయీ రప్పా కలిసినై మన కట్టే వుంచినట్టున్నాడు వెనక... కంట్రోలురేటున ఒక్కొక్కరికీ ఒక అరబస్తా చొప్పునకొలిపించి.. పైకం గోవిందయ్యగారి కిచ్చేదాం." జబ్జీపోజులో అర్డరు జారీచేశాడు హవల్దారు రంగయ్య.

'ఓ నిమిషంలోమీద" అని తిరుపతి లగెత్తుకొంటూ వెళ్ళాడు.


ఇక వుండబట్టలేక పోయాడు గోవిందయ్య.

అమట్ను 'ఇదిగో రంగయ్యా అడుగు ముందుకు వేశావా...మాటదక్కదు ; నీ బాబుగారి సొమ్మను కున్నావా ? మంత్రీ గింత్రీ యెగిరిపోగలదు... ఖా ర్ద' అని ఒక్క దూకు దూకాడు ముందుకి.

చెప్పమంది హుంటరు.

ఏదో చేతి కలంకారంగా వుంటుందని తీసుకొచ్చిన హంటరికి అనుకోకుండా పని చెప్పాలి సొచ్చింది హవల్దార్ రంగయ్యకి సల్లతాచు కాటేసినట్టయి ... 'అమ్మో య్ బాబోయ్... ఒరే ముత్యాలూ... రాజాలూ .. ఎక్కడ సచ్చారా ? ఈ రంగయ్యగాడు నన్ను చంపేస్తున్నాడు ఒంద ర్రోయ్" అంటో దద్దురెన తొడమీద అరచేతో అణిచి పెట్టి, నిప్పుల మీద కోతిలా చిందులు తొక్కాడు గోవిందయ్య.

'డ్రయివరు' ముత్యాలూ 'క్లీనరు' రాజాలూ ఎప్పుడో ఉడాయించేశారు.



రాంపూర్‌రాజా పిహోరురాష్ట్రంలో ఒక మహారాజుగారు ఈరాజావారు కొంతకాలం ఆరాష్ట్రంలోమంత్రి వర్యుడిగా వున్నారు. అప్పట్లో ఆయనగారు అమెరికాలో ఏర్పాటించదానికంటూ ప్రయాణపు ఖర్చం క్రింద రాష్ట్రప్రభుత్వంనుండి 23 వేల రూపాయిలు పుచ్చుకున్నారు. కానీ ఆయనగారు అమెరికా వెళ్ళనూ లేదు ఆ డబ్బు తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమకట్టనూ లేదు ఇదేమని అడిగితే ప్రభుత్వమే ఇంకా తనకు బాకీ ఉందన్నాడట! ఎంతైనా ఆయన మహారాజుగదా ఒక్క రాష్ట్ర ప్రభుత్వ సొమ్మనేమిటి; ఆ రాష్ట్రమంతా ఆయన సొత్తే అయినప్పుడు !

* * *

ఒక మనిషి మాంసం పది లక్షలమందికి విషం. మనిషి మాంసమే ఆహార వస్తు వైనపుడు జరిగేది యిదే. కానీ అదేం లేకుండానే భారతదేశంలో ఆహారవస్తువులన్నీ మనుషుల పాలిట విషమే అవుతున్నాయి ఆరోగ్యశాఖవారు సేకరించిన "మచ్చు" లో ప్రతి మూడిటిలో ఒకటి కల్తీయేనట. అంతేగాదు అందంగా, అలంకారంగా ఆహార పదార్థాలలో కలిపే రంగులన్నీ విషతుల్యమేనట. వీటి మూలంగా ప్రజలకు కాన్సర్ వస్తుందట ! మనం మిఠాయి దుకాణాంకేసిచూస్తే మనల్ని నోరూరిస్తూ ఆహ్వానించే పసుప్పచ్చని రంగులలో కనిపించే ఆలేదిలో కలిపేరంగు మనిషికి కాన్సర్ తెచ్చిపెట్టేదట. ఇంకా అలాగే పనికిమాలిన పుచ్చు సరుకునంతా, ఒకటో నంబరు సరుకులాగా చెలామణి చేయడానికి వ్యాపారులు ఉపయోగించే రంగులన్నీ మనిషి పాలిట విషమేనట ... ఇలాంటివి ఇంకా బోలెడు వివరాలను కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖ బయటపెట్టింది

* * *

1971 ఫిబ్రవరి నుండి జరిగే పరీక్షలలో విద్యార్థులు పుస్తకాలు చూసే పరీక్ష రాయవచ్చునని పంజాబ్ విద్యాశాఖ నిర్ణయించింది. పరీక్షల్లో విద్యార్థులు కాపీలు కొట్టకుండా నివారించేదుకు ఆ రాష్ట్రప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఈ చర్య తీసుకోబోతున్నదట. అన్నిరాష్ట్రాలూ ఈ పంథాన్ని అనుసరిస్తే మంచిదేగదా !

* * *

1969 లో వరదలూ. తుపానులూ మూలంగా భారతదేశంలో 1306 మంది మరణించారు. రు. 331 కోట్ల 13 లక్షల విలువ మేరకు ఆస్తులు సర్వనాశనం అయ్యాయి.

* * *

మధ్యప్రదేశ్‌లో భోపాల్‌కు 20 మైళ్ళ దూరంలోని గోరఖియా గ్రామంలో సాటిభూమి చట్టబద్ధంగా హరిజనులకు చెందిన కొద్దిపాటి భూమిలో హరిజనులను ప్రవేశించనివ్వకుండా అగ్రవర్ణాలవారు (రాకుర్లు) అటకాయించి. 12 మంది హరిజనులను బావచితుకకొట్టారట!

'రూల్సట రూల్సు! వంతెన మీద బస్తాలు నిలవుంచుకుని పదే వున్నాయని రాశావ్వావే ... ఏ రూల్సు ప్రకారం? రేత్రి రేత్రి దొంగల్లే దాటేస్తున్నావే బస్తాలు ... ఏ రూల్సు ప్రకారం? మిలట్రీ అట మిలట్రీ! మేమేమో అక్కడ ఖాకీ గుడ్డవేసుకుని ..ఎండనకా వానవకా...మంచు కొండల్లో . చలికి కొంకర్లుపోతో ... ఒక చెంబనీంఎ గాడి పొయ్యిలో చింత కట్టెల్లే పేలిపోతుంటే ..మీరేమో ఇక్కడ మా బ్రతుకుల మీద పందిరిపెట్టి మంచాలేసుకుని ... చీకట్లో రూపాయిలు నోట్లు కొంటో కులుకుతున్నారా? ఇలాంటి వాళ్ళని ... నాసామిరంగ...రెక్కలు విరిచి..బాణీకాయి పేకేజీ పెట్టెల్లోకుక్కి ..వార్ ఫ్రంటికి పట్టించి...ఒక్కొక్కడ్ని ఒక్కొక్క శత్రు సిపాయికి అంటగట్టి .. ఒక్కొక్క పాటన టాంకు క్రిందకి దొళ్ళేసేసరి పీడా వదులుతుంది. వడ్లపురికింద పందికొక్కులల్లే తినుగుతో...సాగుతోందిగదా అని రేగిపోతో... పైగా నేను బందిపోటునంటావా? దొంగవి నువ్వా నేనా చెప్పవయ్యా పెద్దమనిషీ?"

హవల్దార్ రంగయ్య చిటపటు ఇలా సాగిస్తె ఈబెలాంటి మాటల మధ్య చిత్రహింస భరిస్తో ఇరగాడీ భరతం తరవాత అనుకుని ... మెదల కుండా పూడుకున్నాడు షావుకారు గోవిందయ్య ఆ బింకంలో వార్‌ఫండు కింద ఆ మధ్య తనిచ్చిన బారీ మొత్తం బదుపూ ఇటీవల ఎంక్వైరీ నెన్నవ్వుడు యం. యల్. ఏ గారికి తనిచ్చిన డిన్నర్‌లో గరంగరం పాయసంపు వేడీ వరుసగా మెదసేసుకున్నాయి.

భళ్లున తెల్లవారింది అటు కొంపాలలోనించీ గోడవెచ్చవి కిరణాలు జొనిపె రాత్రి తను లేని ప్పుడు జరుగుతున్న మరంతాలకి మచ్చు లేదు కుంటున్నాడు లోకబాంధవుడు సూర్యభగవానుడు.

మాలపల్లి నించీ జనం బిల బిలలాడుతూ వచ్చేశారు లారీ పట్టించాలిసిన అవసరం లేకుండా మునపటిగారే వచ్చేశారు

వారి సమక్షంలో తిరపతి టార్పాలిన్ మీద బస్తాలు గుమ్మరించి శిఖాసంచం పుచ్చుకుని 'ఎట్టండయ్యా పట్టండని', 'లాభం ...ఒకటీ... రెండూ మూడూ" అని గింజలు కొలుస్తూ వూగిపోతున్నాడు. మధ్య మధ్య షావుకారు గోవిందయ్య వంక వోరగా చూస్తూ భయం నటిస్తున్నాడు.

బుద్ధిమంతుడల్లే లెక్క ప్రకారం డబ్బు తీసుకొంటూ నిలబడ్డాడు గోవిందయ్య.

## 2

అక్కడ యుద్ధం కాస్త తెరిపిచ్చిందిగదాని రెండునెలలు సెలవుపెట్టి స్వగ్రామం పాలెం వచ్చాడు హవల్దార్ రంగయ్య.

ఇంటిదగ్గర పరిస్థితి —

పాలిచ్చాలు దొరక్క అతనిభార్య పిల్లడితో సహా పుట్టింటికి వెళ్ళిపోయింది. అతనితల్లి బియ్యం రేషన్‌కని ప్రొద్దున్నపోయి సాయంత్రం ప్రొద్దు వాటారింతరవాతగాని కొంపకి చేరుకోవడం లేదు మొన్న అతని చెల్లెలు పంచదార క్యూలో శోష వచ్చి పడిపోయింది. అతని ఎకరం యాభై సెంట్ల పొలానికి నీళ్ళురాకుండా ఆ వూరి పెద్దరైతు పంట బోదె కెగువని గండికొట్టి తనచేలు నింపుకున్నాడు. పిటీషన్ పెడితే దిక్కూ దివాణమూ లేదు. పెరటివేపు పడిపోయిన ఇంటిగోడకని ఒక సిమెంటుబస్తా ఇరవై రూపాయిలికి బ్లాక్‌మార్కెట్లోకొని ఇంటికి తెస్తే. సగం చిరతిరపతి మద్దవున్న దందులో. ఇంత సుభిక్షంగా వుంది ... తనయిల్లూ... తన వూరూ ... తన దేశమూ చుట్టూవున్న దారిద్ర్యాన్ని దస్తుకింద మార్చుకుంటున్న గుంట నక్కలకి పట్టాభిషేకం జరుగుతోంది ఎక్కడ జూచినా! కాలే కడుపుల్లోనించీ ఐశ్వర్యాలకి కనపడని తూరలు వేసుకొంటో .. దొంగలు దొరటోపీ పెట్టుకుని . ఖుషీగా తిరుగుతున్నారు

తిరపతి అతని జీతగాడు

గోవిందయ్య బియ్యపు బస్తాలతో మొదలు పెట్టాడు మరామత్తు కార్యక్రమం.

## 3

ఇదిగో గోవిందయ్యా – నీకు తెలివి తక్కువా ఆకలెక్కువాను. తను తెప్పించిన పూరీలు నమలేని తను పోయించిన కాఫీ సిప్‌చేస్తో .. టి. యస్. వో. చేస్తున్న హేళనకి . మొహం కంద గడ్డయింది రైస్‌మిల్లు ప్రొప్రయిటరు గోవిందయ్యకి.

మిల్లు ఆవరణలో ముందున్న ఆఫీసు గదిలో కూచున్నారిద్దరూ. వెలపలి చప్టా చేసిన కళ్ళంలో ఉప్పుడు బియ్యంపెగుమతుల కని బంగారం కుప్ప పోసినట్లు ఆరబోసిన ధాన్యరాశి కిటికీసువ్వలలోనించీ మెరుస్తోంది. నెత్తిన ముట్టకుదుళ్ళు పెట్టుకుని ..విభూతి పులుముకున్న వైరాగుల్లల్లే వొంటి నిండా దుమ్మూ దూగరా అలుముకుపోయి ..ఆడ కూలీలు బట్టాడాకని బైట కూచున్నారు. హాలులో పద్దు పెట్టెల ముందు కూచుని గుమాస్తాలు లావుపాటి రిజిస్టర్లు ముందేసుకుని తల వొంచుకుని పద్దులు రాసుకుంటున్నారు. సాంబార్ తో మీద పాంఫ్లెట్ పుల్లలు వెలుగుతున్నాయి మిల్లు గేటుముందు ధాన్యం బస్తాలతో రెండెడ్లబళ్లు వరుసగా నిలబడి ఉన్నాయి. ముందాగిన బళ్ళ వెనకాతల నించి ముట్టెలు సాచి గడ్డిపోచ లందుకొని చుట్టూ నడుస్తున్న పానంతో మాకేం పనిలేనట్టు మాగన్నుగా నెమరువేస్తో నిలుచున్నాయి బండి ఎడ్లు.

అనవయ్యా అను... నేనేగా నీకు లోకువ '


ఉక్రోషం వాలకపోశాడు గోవిందయ్య .

ఈ టి.యస్.ఓ. పల్లయి ఆఫీసరుగదా అందరం దండగా విలుస్తాడంటే .. తనకి ఎదురెత్తుగా... శ్రీరంగనీతులు వల్లిస్తున్నాడు. అవును, నమ్మితే వాడికన్నా మింగినవాడు ఘనుడు కాడామరి? అతగాడు గట్టునే వున్నాడు. కాస్త కుదదలావుంది గావును. దండుకుందామని వచ్చాడు పాపం

"అసలింతకీ సూవర్నెంటుకి ఏమని పోలీస్ రిపోర్టిద్దావూ!' అని నిగ్గదీశాడు టి యస్ ఓ.

మొన్న ఒక అరబస్తా బియ్యం కావాలని వచ్చాడు హవల్దార్ రంగయ్య. లేవన్నాను .. ఆ కావేశమీద గొడ్డుని బాదినట్టు బాదాడు దవుర్జన్యంగా అని పెట్టాను'

భేషుగ్గా వుందికదూ? తుంటిమీద కొడితే పళ్ళు రాలినా రాలత్తె మహాసుభావా! అతగాడు నిన్ను కొడితే ..నువ్వేమో అలాగని రిపోర్టు బనాయిస్తే . రేపు సబిన్స్పెక్టరు దరియాప్తుకొస్తే.. దేనికందుకు కొట్టాహూ అని ఆ మిలటరీ వస్తాదు వాగ్మూలమిస్తే ..ఆ మట్ను లోన వంతెన బస్తాలుంటే పదే వున్నయ్యాని నువ్వేలా సర్దిపై చేశావయ్యా?" అని ఇటు తిరిగి నా పీకలమీదకి రాగలదు: సూది కోసం సోదికెళితే పాతరంకులు బయటపడతయి: ఉరుమురిమి మంగలంమీద పడినట్టు ... బాబ్బాబు నా వుద్యోగాని కెసరెట్టకు, నువ్విచ్చిన పిటీషను



పీమీదకే తిరుగుతుంది కూడాను" అని అంగ లార్చాడు టి. యస్. వో.

నాలిక కొరుక్కుని...కొరివితో తల గోక్కుం టున్న వయనం ఇప్పుడొచ్చి, 'అవునండోయ్— మరిప్పుడెలా?" అని తెల్లమొహం పెట్టాడు గోవిం దయ్య. ఈ వ్యవహారంలో తన జాతకమూ, టి.యస్.వో. జాతకమూ బొమ్మా బొరుసూ కింద ముడిపడి వున్నాయి ఖర్మ అని చటుక్కున స్ఫురించి- ఇక్కడే పీకులా వ్రేలాడుతోందా ... తెక్కిరిస్తు న్నానేమో అని ఆలోచనలో పడ్డాడు.

'ఇటు చూడు గోవిందయ్యా, ఆ పిటీషన్' సూపర్నెంటుకి పంపి .. ఇటు యస్సైకి గట్టి దెయ్యి తగిలించి వచ్చావా?'

"లేకపోతే ఈ రోజుల్లో పని జరిగేనా? అది మిషన్‌లో ఆయిల్ లాంటిది కదా?"

"చూడు - మళ్ళీ అలాంటి గట్టిదెయ్యే తగిలించి 'ఆ పిటీషన్' ఎత్తేయ్యమను. తెలిసిందా? లేక పోతే నీ కొంపా నా కొంపా జాయింటుగా అంటుకుంటై' అని అంతరంగికంగా సలహా యిచ్చాడు టి. యస్. ఓ.

ఇప్పుడా? ఈ స్టేజిలోనా?" అరిచాడు గోవిందయ్య.

'నీ ఇలు వల్లకాడుగాను ... రంకెలు వెయ్య కయ్యా, తేలు కుట్టిన దొంగ గోలపెడితే ఎలా గోవిందయ్యా?"

పెట్టిన పిటీషన్ని ఎత్తించాల్నంటే మళ్ళీ చేతి చమురు వదలాల్సిందేనన్నమాటేగా. పాండవులవారి సంపాద్యం దుర్యోధనాదుల పిండాకూళ్ళకి సరిపో యిందట? ఏడిసినట్టుంది, తాకాదార్లుగా రేమి చేస్తున్నారయ్యా అంటే చేసిన తప్పులు దిద్దుకొం టున్నారు అని కబురు! ఇంకా...ఇదిగో...ఈ రంగయ్య ..వూళ్ళో మహా అదిరిపాటుగావున్నాడు ... చిక్కడే చిక్కాడు పాతెయ్యాలనుకున్నారు తనూ! తాళంచెవుల గుత్తి గల్లాపెట్టెకేసి కొట్టాడు గోవిందయ్య.

చల్లగా సలహా ఇచ్చి చక్కా పోయాడు 'టి యస్. వో.'

ఓ యబ్బో! తప్పేం తలకెత్తినట్టు మాట్లాడతాడే గోవిందయ్య! పది రూపాయలు దండుకున్నాడో ఒక రూపాయి చేపాటు దాన కర్ణుడల్లే మొహం పెడతాడేమిటి పైగా? పాపం పంచుకుంటే వల్ల బడుతుందని ఈయనేగా వుపదేశిస్తా ... మొదట్లో తనకేమి తెలుసూ? తనచుట్టూ..ఈ మిల్లు వోనర్ల చుట్టూ ... శ్రీమహాలక్ష్మి ఇన్ని వంకర నడకలు నడుస్తుందనీ ... ప్రజల నెత్తిని ఎంతమంది ఎన్ని చేతులు పెట్టినా ఇంకా ఖాళీ మిగిలే వుంటుందనీ!

## 4

ఊళ్ళోకి సబిన్‌స్పెక్టరూ, ఒక హెడ్డూ యిద్దరు జవాన్లూ వచ్చారు పర్నాడు.

వస్తూనే చౌదరిగారింటికి వెళ్ళాడు యస్సైయ్'. సబిన్‌స్పెక్టరికి యస్సైయి అని సంగ్రహ నామ ధేయం.

చౌదరిగారు పెరట్లో గడ్డివాము వేయిస్తూ ఆదరా బాదరా వచ్చేశాడు.

కాఫీలు అయిన తరువాత, యస్సైయ్' నేరుగా విషయాని కొచ్చేశాడు.

ఏమిటండీ చౌదరిగారూ! గోవిందయ్యగారిని చితక బాదిస్తారటనే!

ఆ భాష ఎలా ప్రమాదకరంగా వుంది చౌదరి ఉలిక్కిపడ్డాడు.

చౌదరి, వెంకట్రామయ్య నాయుడూ, వగయిరా వగయిరా అంతా గోవిందయ్యకి వెగస్పార్టీ

పాలెం ఊరంతా కలిసి ఉసిరికాయంత. పార్టీల మధ్య తగువుమాత్రం తాటికాయకంత! మొన్న పంచాయతీ ఎలక్షన్లయిన దగ్గర్నించీ రెండుపార్టీల మధ్య పచ్చగడ్డివేస్తే భగుమంటోంది. దానితో ఆ వూళ్ళో .. ఒక దొంగతనం జరిగినా... ఒక దొమ్మీ రేగినా... ఒక రంకు నడిచినా... ఒక గలాటావచ్చిపడ్డా .. ఏ నేరం జరిగినా... నిజా నిజాలతో ఎవ్వరికీ ప్రమేయం లేకపోవడమూ... అవతల ఆసామీ గోతిలోపడడం తరవాయి... ఇవతలపార్టీవాళ్ళు తలా ఒకరాయీ విసరనూ... పరిపాటి అయిపోయింది. ఆ తరవాత పోలీసుల కన్న మాటేమిటి? బ్రహ్మ రుద్రుడికయినా సరే... అసలు జరిగింది ఫలానా అన్న ఆచోకీ చిక్కడంలేదు. పోలీసువారికి ఈ పరిస్థితి మహా పసందుగా వుంది. ఏ ఫిర్యాదువచ్చినా, అది పార్టీలు కలుకలలో ఒక భాగంకింద జమకట్టిపారేసి అసలు నేరంతాలూకు కూపీలుతీసి బైటపెట్టాల్సిన ముఖ్యమైన కార్యక్రమానికి సుస్తాగా తిలోదకాలిచ్చి ఖరాగా కూచున్నారు.

"ఇదేమిటిసార్ ఆ గోవిందయ్య బస్తాలు దొంగ చాటుగా ఎగుమతి చెయ్యబోనూ... హవల్దార్ రంగయ్య లారీ అటకాయించనూ .. ఏం మాటలు పెరిగినయ్యో మరి... అతగాడు ఒడిత దాణా వాయించా ... మధ్య గోవిందయ్యని ఏం చితక బొడిపించా రంటా రేమిట్సార్?' అని వాపో యాడు చౌదరి.

సబిన్‌స్పెక్టర్ ఒక్కడే మాటమీద ఉన్నాడు.

"ఇదిగో చౌదరిగారూ... మీ మాట కాదనను. కాని ... బియ్యం రవాణా ఏమో నాకు తెలీదు... మా కొచ్చిన రిపోర్టు ...అదే సూపర్నెంటు కొచ్చిన పిటీషన్ హవల్దార్ రంగయ్యగారి తోలు పటకా గోవిందయ్యగారి వీపుమీద విమానంమోత మోగిం దని. ఇదంతా యేదో పార్టీ వ్యవహారంగా ఉంది. ఈ ఊరికి వుందిగా అసవాయితీ. దీని వెనకాల ఎవరెవరు వత్తాసీ వున్నారో తేలాలిప్పుడు." అని కుర్చీకి జారిగిల బడ్డాడు యస్సైయి.

యస్సైయి మాటలో సబివూ సందర్భమూ అవు పళ్ళేదు చౌదరికి. అసలు కొట్టిన ముద్దాయినీ... కొట్టించుకున్న ఫిర్యాదినీ వొదిలేసి. మధ్యస్థంగా ఊళ్ళోవాళ్ళందరి పని పడతానంటా డేమిటి సబిన్ స్పెక్టరు?.

[సశేషం]



* భాస్కర్‌కుమార్ *

ఇద్దరు పాతమిత్రులు కల్సుకున్నారు బజారులో 'కులాసా' అన్నట్టు కళ్ళెగరేశాడు సత్తిరంగారావు.

"ఆఁ .... కుక్కలా సే చ్చిచ్చిదిగోయి నననననత్తి కుక్కుదుడుసాదని దాదాదా డాక్టర్ రావ్ దదదగ్గరికి వెవెవెవెళ్తున్నాను"

"ఓఁ . ఆయన మ్మంచివాడు నానానా నాకు క్కు-క్కు-దిరిచ్చింది ఆయనే" అన్నాడు మిత్రుడు.

# మానవజాతి ఆహారసమస్య

(35 వ పేజీ తరువాయి)

క్రితం తిమింగలాలను అలాగే నిర్మూలించారు. శాస్త్రీయ పద్ధతులలో వేటసాగిస్తే, చేపల సంతానాభి వృద్ధికి నష్టం కలగకుండా, యిప్పటి కన్న రెట్టింపు చేపలు పట్టగోవచ్చునని సముద్ర శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

చేపల పనపులను హెచ్చు చేయడానికి జపాను చిత్రమైన పథకం రూపొందిస్తోంది. ఒడ్డు దరినున్న లోతు తక్కువ నీటిలోకి ప్రత్యేకమైన ధ్వని తరంగాలతో చేపల్ని ఆకర్షించడం వారి పథకం. ఇక్కడ చేపలకి క్రమం తప్పకుండా మేత వేస్తారు. శీతాకాలంలో అణు విద్యుత్కేం ద్రాలనుంచి, థర్మల్ విద్యుత్కేంద్రాల నుంచి వచ్చే వేడినీటితో చేపల ఆహార భూముల్ని పెంచ బడుస్తారు. తీరప్రాంత జలాల్లో పదిశాతం భాగంలో అంత సాంద్రంగా చేపలవేట సాగిస్తే జపానుకు కావలసిన జంతు మాంసకృత్తుల సమస్య తీరుతుం దని భావించబడుతూంది.

అంటే ఏమిటన్నమాట? 2 వేల సంవత్సరాల నాటికి ఆహారోత్పత్తి రెట్టింపు చేయడానికి రెండు మార్గాలున్నాయి. మాత్రలు మింగడం కృత్రిమ ఆహారాలు తినడం అవసరం లేదు. రాబోయే దశాబ్దాలలో మన ఆహారం చాలా పోష కమూ, రుచికరమూ, విలువైనదిగా వుంటుంది. అపారంగా వున్న ప్రకృతి వనరులను సాంద్ర తరంగా వినియోగించడం ద్వారా ప్రధానంగా ఆహార సమస్య పరిష్కరించబడుతుంది.

★

(గతసంచిక తరువాయి)

చౌదరిగారికింకా పోలీసు వ్యవహారాలు అంతు పటలేదు.

ఈ పితలాటం 'పోలీసు డిపార్టుమెంటు'కి సాధారణమైనలాటిది. అటూయిటూ ఐశ్వర్యం కలిసిన మోతుబరులమధ్య పొక్కిన వ్యవహారం! ఊరికేనే పోనిస్తే ఎలా? నేరస్తుడు ఫలానా అని స్పష్టంగానూ, అతి సులభంగానూ తేలిపోయి కనపడుతున్నా.. ఎంక్వయిరీ నేరంచుట్టూ, నేరస్తుడి చుట్టూ ఎన్ని మెలికలు తిరిగితే అంత మంచిది ఆఖరికి కేసుకి సంబంధించిన నిజమైన చరిత్ర పోనీ ..తేసుకోకపోనీ అదివేరుమాట . మధ్యే మార్గంలో అనేరాన్ని ఎవ్విధుకాలమీన మోపుతుంటూ పోతేఎంతగా కేసుదర్యాప్తు పకడ్బందీగా సాగుతున్నట్టు లెక్కకిరానా...ఆ సందున వన గూడే ప్రయోజనాలు కోకొల్లలు

సబిన్స్పెక్టర్'గారు వెళ్ళింతర్వాత... హెడ్ కానిస్టేబుల్ నిలవుంది చౌదరిగార్ని మూలకి తీసికెళ్ళి బోధచేశాడు. వ్యవహారమేమీ దాచుండలేదని.. 'సబిన్స్పెక్టరు' అఖండుడని ... కోతిపుంటు బ్రహ్మరాక్షసి రాకముందే పాలాస్త్రీవట్టేసడిపోవడం మంచిదని ... అసలకి అందకుండా ... పోకకి పొందకుండా 'వార్నింగు'లు వొదిలాడు

దానితో చౌదరికి గంగవెర్రులెత్తినై.

ఈ గోవిందయ్య! అతగాడి దొంగరవాణాలు అడుగున పడిపోయినై!! పోలీసుల్ని కట్టుకుని.. గూడుపుఠాణీచేసి . అయినవాళ్ళనీ, కానివాళ్ళనీ ఇందులో యిరికిద్దామని చూస్తున్నాడు పైపెచ్చు! అర్థమైపోయింది—

రాత్రి స్టూడుమేష్టరు శర్మవచ్చి చౌదర్ని కలుసుకుని 'చూశావయ్యా నన్నిరికించాలని చూస్తున్నాడు గోవిందయ్య.! అని మొరపెట్టాడు.

చౌదరీ, శర్మా కలిసి నాయుడిగార్ని సంప్రదించారు!


ఎవరికివారికి ఉలికిపాటెక్కువయింది. దాని కిందకి చన్నీళ్ళొస్తున్నాయని.

ఆ ముగ్గు యివతల పార్టీవాళ్ళు. చిన్నచిన్న జట్లుగానూ... ఎవరికివాడుగానూ . ఒకరికి తెలియకుండా ఒకరూనూ... ఎర్రటోపీల మధ్య నలుగుతున్నది. అఖర్ను దుమ్ము దులుపుకుని... అమ్మయ్య. బైటపడ్డా' మనుకొని తృప్తిగా నిట్టూర్చారు.

నిజానికివాళ్ళు ఇరుక్కున్నదిలేదు. బైటపడిందీ లేదు

దరిమిలా పిటీషనెత్తించేందుకు గోవిందయ్యే "యస్సయి"చుట్టూ తిరుగుతున్నాడని వాళ్ళకి తెలియనే తెలియదు.

అసలు కథానాయకులు...హవల్దారు రంగయ్యని గానీ...తిరుపతిని గానీ ఆ గాలి సోకనేలేదు. తన నొక్కణ్ణీ పిలిపించి కుమలబొడుస్తారేమో పోలీసులు అని హడలిపోతున్నాడు తిరపతి. 'కొట్టింది నేను గదా నువ్వు నిశ్చింతగా వుండుమీ" అని భరోసా ఇచ్చాడు హవల్దార్ రంగయ్య.



# నామీద కేసు నడవాల్సిందే

కొనకళ్ళ వెంకటరత్నం

## 5

సబిన్స్పెక్టరుగారు పోలీసు స్టేషన్లో అడుగు పెట్టగానే. సెంట్రీ ఎటెన్షనయి సెల్యూట్ చేశాడు ముందుహాలులో అసిస్టెంటు సబిన్స్పెక్టరు' డ్యూటీ రోస్టరు' ముందేసుకుని జవాన్లకి బీట్ డ్యూటీలు వేస్తున్నాడు. అయి మూలగా రాక్ లో బయనెట్లు మెరుస్తున్నాయి. పక్కని లాకప్'లో రాత్రి రికామీగా తాగి తందనాలాడుతూ దొరికిన కేడీ లిద్దరు కటకటాలలోనించి బిక్కు బిక్కుమని చూస్తూ నిలబున్నారు. సబిన్స్పెక్టరు కిట్ ఇన్స్పెక్షన్ చేసి తన ఆఫీసు రూం'లోకి వెళ్ళిపోయి కూచున్నాడు.

ఆయన కొంచెం స్థూలం, అందాత కూచోగానే బెల్టు కాస్త వొదులు చేసుకున్నాడు. పోరేజ్ క్యాప్ హ్యాంగర్' మీదకి గిరాటేసి, రైటర్! అని పిలిచాడు. 'రైటరు' వచ్చి, ఎటెన్షనయి' సెల్యూట్ చేసి టి డి యస్సయి ముందుంచాడు. టేబిలు మీద బీరా రెకు ప్రేలో ఎదురు చూస్తున్న కాగితాలు సీలింగ్ ఫాన్ కింద రెప రెప లాడుతున్నాయి బొత్తిపైన నీలంరంగు కాగితం చూచి ఉలిక్కి పడ్డాడు 'యస్సయి . అది గోవిందయ్య ఇచ్చిన పిటీషన్ మొన్ననే 'ఎంక్వయిరీ రిపోర్టు' వ్రాసి పంపేశాడు సూపర్నెంటుకి. మళ్ళీ తిరిగి

మొండిగా అనేస్తున్నారంటే, చాలా దూరం వెడు తుందిస్మండీ.. ఆలోచించుకోండి మరి' అధికారి హోదాలో సీరియస్సు"గా కంఠం మార్చాడు 'యస్సాయి.

'క్షమించండి ...నాది తప్పుకాదు-కాదు-కాదు' రెచ్చిపోయాడు హవల్దారు.

'ఇకపోతే మీరు గ్రామం కొట్లాటలలో తల దూరుస్తున్నారని మీ కొలనల్‌కి రిపోర్టు పంపినా పంపాలిసి వస్తుందిస్మండీ: నాదేంలేదు. ముగ్గులోకి దిగమంటారా ? దిగుతాను' తల వారగా వంచి గోడమీద పాంచున్న బల్లి వాటంగా మొహం పెట్టాడు 'యస్సాయి.

దిగండి సార్ ... దిగండి... దింపుదామనే కదండీ నేను వస్తా'

పకాలు మని నవ్వేడు యస్సాయి. అమట్న టకామని ప్లేటుమార్చి 'ఇదిగో రంగయ్యగారూ నేనుచెప్తా వినండి. ఈ కేసు చాలావరకు దర్యాప్తు చేశాను నేను. మీరు కొట్టినమాట నిజమే కావచ్చు గోవిందయ్య దొంగ వాంగ్మూలాలు నిజమేననుకుందాం. మీరు తగిన శిక్షవేశారంటాను. కుక్కకాటుకు చెప్పు దెబ్బ రైతులదగ్గర పెచ్చురేటు పెట్టి కొనివుంటాడు ధాన్యం చచ్చినట్లు కంట్రోల్ రేటుకి అమ్మవలసి వచ్చింది. రోగం కుదిరింది. దానికితోడు వాళ్ల హవాపమయిందా చిన్నప్పటి దొండాకు పసరు సమేతా కక్కించారా ? ఇకపోతే అవన్నీ లెక్కించుకుంటే టి యస్.ఒ.గారి పిల్ల సమేరీ ఒక ఒడంబడా ఇందులో ? మీరంతా ఒక ఊరివాళ్లు తెల్లారితే మొహమొహాలు చూసుకునేవాళ్లు. అవునా కాపేషీలు కక్షలూ పెంచుకుంటే కలిసొచ్చేదేమిటి చెప్పండి ? ఇవన్నీ ఆలోచించి మీ కుపకారం చేద్దామన్న దృష్ట్యా... గోవిందయ్య దగ్గర స్టేట్‌మెంటు తీసుకున్నాలెండి మీరు కొట్టలేదు అని వ్రాసిచ్చాడు మానవుడు ? నేనంటాను... మీరు కూడా ఒక స్టేట్‌మెంటివ్వండి కొట్టలేదూ అని. రెండూ జోడించి పిటీషనెత్తేయించేస్తా, అర్థమయింది కదండీ' అని మెదలకుండా పూరుకున్నాడు యస్సాయి.

'అయ్యా సబిన్‌స్పెక్టరుగారూ!మునసబు గారికీ టి యస్. వొగారికీ, గోవిందయ్య గారికీ తమ సానుభూతి ఎంతో అవసరం. వారి మీద కేసు పెట్టమని నేనేమీ అర్థించేందుకు రాలేదండి. గోవిందయ్య గారిని నేను కొట్టిన కేసుమటుకు బుట్ట దాఖలా చెయ్యొద్దు . . ఆ ఉపకారం మటుకు చెయ్యండి దయచేసి.'

'మీ యిల్లు బంగారంగాను ... ఆ గోవిందయ్యే . రంగయ్య నన్ను కొట్టలేదు నెట్టాడంతేనూ అను మెల్లో అంటుంటేనూ ఒక చెంప నించీ." పక పక నవ్వాడు యస్సాయి.

'నా సాక్షులు నాకూ వున్నారు గదండీ'

"మీ సాక్షులా ? దేనికి ?"

'నేను కొట్టినట్టు ..నా చేత్తో...హంటరుచ్చుకొని ... లాఠీ అటకాయించి మరీ ! ఒకటేమిటి ...

అయ్యా రంగయ్యగారూ ఉడుకురక్తం మీద మీకు తెలీడం లేదు ఖర్మ. ప్రాణాలొడ్డి దేశాన్ని రక్షించాల్సిన యోధులు మీరు. మీరు గోవిందయ్యని కొట్టినా ..కొట్టినట్టు మీరు బల్లగుద్ది చెబుతున్నా.. కొట్టనట్టే రాసుకోవాల్నండి మేము. దేశాన్ని రక్షించాలిసిందేమో మీరు ! ఇలాంటి తవ్వాయిలు రాకుండా...మీ మీద ఈగ వాలకుండా...మిమ్మల్ని రక్షించుకోవాలిసిందిమేము .మీకుతెలియందేముంది చెప్పండి' గుర్రాన్ని తినిపిస్తూ సవారీ గుర్రాన్ని దువ్వినట్టు దువ్వుతున్నాడు యస్సాయి,

హవల్దారు రంగయ్య ఇష్టంగా నవ్వుతూనే—

'అమ్మమ్మ! యస్సాయిగారికెంత శ్రమే? ఏదీ? నాలాంటి వాళ్ళని రక్షించే కార్యక్రమం అంత భారం మీ భుజస్కంధాలమీద వుంచడమే ? అడుగడుక్కీ నిప్పు గుండాలు దూకాలిసిన వుద్యోగమంది మాది. ఫిరంగి గుళ్ళకి మేతగా ముందు పీఠిన నడవాలిసిన మొరటుదండి మాది. అపాయమెంత పెద్దదయితే అంత వెడల్పుగా రెక్కలు విప్పుకునే ఛాతీ అండిది. సిస్సు ఖల్లినకొద్దీ నిక్క




బొడుచుకునే అగ్నిజ్వాలలున్నా యిందులో. తమ రక్షణ అవసరమయ్యే ఘరానా పెద్దమనుషులు వేరే వున్నారండి. వారిని ఆదుకోండి చాలు. ఇంతకీ నా స్టేట్‌మెంటు తీసుకుందుకు కబురుపెట్టారనుకుని సంబరపడి వచ్చానండి తీసుకుంటారా' కుర్చీలోంచి లేచి వొళ్ళు విరుచుకున్నాడు హవల్దార్ రంగయ్య.

'యస్సాయి ఎర్రబడిపోయాడు.

పెన్ క్యాప్ కొరుక్కొంటూ ఏమీ పాలుపోక- 'తరవాత తీసుకుంటాములెండి మీ స్టేట్‌మెంటు" అన్నాడు ఈసురోమంటూ.

తన ఎత్తుగడ పసిగట్టేసినట్టున్నా డీ మిలిటరీ శిఖండి !

సెలవు' హవల్దార్ రంగయ్య మెల్లిగా బైటికి నడిచాడు. రైటరూ చుట్టూవున్న జవాన్లూ గుడ్లప్పగించి మింగుతో చూస్తున్నారు.

యస్సాయి అతను వెళ్ళిన త్రోవంటే చూస్తూ కూచుండిపోయాడు.

సివంగి నడక

ఇన్నాళ్ళూ ఆ యస్సాయి అనుభవం వేరు. ఒక నేరం జరిగిందీ అంటే నేరగాళ్ళంతా చుట్టూ ముగి ..పోలీసు బూజులా పట్టుకుని ... కాళ్ళా వేళ్లా పడి—

"అయ్యా బాబూ

ఈసారికి వదిలెయ్యండి మహాప్రభో...

బుద్ధి గడ్డి తిన్నదండి'

"చచ్చి మీ కడుపున పుడతాం మారాజా"

— అని పెనుగులాడుతుంటే

ఆ పప్పు లేమీ ఉడకవు

"పేషా లిక్కడ కాదు

అని దులిపేస్తూ వచ్చిన పట్టాలు రుచి చూచీ చూచీ ఉన్న యస్సాయికి "నా మీద కేసు నడవాలిసిందే' అని సవాల్‌చేసి... విబ్బరంగా నిలబడిన మొండిఘటం నేటి కెదురయ్యాడు !

ఈ లెక్కన ఇతగాడి దగ్గర్నించీ స్టేట్‌మెంటు తీసుకోవడమెట్లా ? సూపర్నెంటు కావాలంటుంటేనే. తీరామోపి కొట్టినమాట అబద్ధమని. గోవిందయ్యే ఆ మేరకి వ్రాసిచ్చాడనీ, వ్రాసిపారేశాడే తను అనాలోచితంగా. ఇప్పుడెలా? ఇమ్మనమని బలాత్కరిస్తే కొట్టినమాట నిజమేనని ఖచ్చితంగా వ్రాసిచ్చేలావున్నాడీ వస్తాదు తీగ కదిపితే. డొంకన్న మాటేమిటి... అడివంతా కదల్చవచ్చునుగా ! అదీ అతని దిలాసా

"కాగా... మన మితన్ని స్టేషనికి పిలిపించామనీ ... కొట్టలేదన్నట్టు స్టేట్‌మెంటిమ్మనమని బలాత్కరించామనీ... ఉటంకించకుండా వుంటాడని నమ్మకమేమిటీ అసలు ?"

అదీ సందేహమేనండి" తల గోక్కున్నాడు 'రైటర్.

"చచ్చాంపో' కూజాలోవున్న మంచినీళ్ళన్నీ వొంపుకుని గడగడ తాగేశాడు యస్సాయి'.

## 6

బైట కాలాయి గట్టుమీద కూచున్న తిరుపతి రంగయ్యని కలిశాడు. తుపాకులు భుజమ్మీద పెట్టుకుని ఖైదీ కమాను డ్యూటీమీద పోతున్నారిద్దరు జవాన్లు. వాళ్ళ పక్కనించి తెల్లగా బుస బుస పొంగొస్తున్న బుంగలతో జవ్వు జవ్వుమని వూగిపోతూ కల్లుకావిళ్ళు దూసుకుపోతున్నాయి, అదంతా సీరాకింద లెక్క ! సారాకోసంకాదు !!

అంతా విని —

మనలో మన మాట. అంతాకలిసి గోవిందయ్య పిటీషను మాఫీచేద్దామని ఎత్తా ఏమిటిదంతా రంగయ్య బాబూ ?" అని ముక్కు మూసుకున్నాడు తిరపతి.

'కనపట్టంలే... సందేహం కూడానా, కలవనీ కలవనీ... అందరినీ కట్టగట్టి దింపుతా నట్టేట్లో. ఈ గోవిందయ్యనే మునసబునీ టి యస్.ఒ నీ చెక్‌పోస్ట్ దగరున్న డిప్టీ తాసీల్దారినీ యస్సాయినీ అందర్నీ. నామీద కేసు నడవాల్సిందే మరి"కసిగా మీసం మెలేశాడు హవల్దారు రంగయ్య.

రోడ్డు మరమ్మత్తుకని పోసిన కంకరరాళ్ళ గుట్టలు ఏడాదినించీ పడివున్నయ్యేమో. విసుగొచ్చి రోడ్డుకింత వెడల్పెందుకూ.' అనిఅవొకటీ యిటు కటీ విస్తరించుకున్నాయి. హవల్దార్ రంగయ్య మిలటరీ బూట్లక్రింద చెదిరిపోతున్నాయరాళ్ళు ★